# టెట్ పేపర్-1 ప్రశ్నపత్రం-సమాధానాలు

1. సాంఘిక సాంస్కృతిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు?
   1) బ్రూనర్ 2) రోజర్స్ 3) బండూర 4) వైగాట్స్కీ
2. అభ్యసనానికి ఇది మంచి నిర్వచనం?
   1) శారీరకాభివృద్ధి ద్వారా ప్రవర్తనలో కలిగే శాశ్వతమార్పు
   2) శిక్ష ద్వారా ప్రవర్తనలో కలిగే మార్పు
   3) ప్రవర్తనలో ఏదేని మార్పు
   4) అనుభవం ద్వారా ప్రవర్తనలో కలిగే దాదాపు శాశ్వత మార్పు
3. అంతర్గత ప్రేరణ దేనికి సంబంధించింది?
   1) ప్రవర్తనను నియంత్రించే స్పష్టమైన బహిర్గత కారకాలు
   2) అధిక బహిర్గత ప్రేరణ
   3) అనివార్యం లేదా సమ్మతి
   4) వ్యక్తి ప్రవర్తనకు స్పష్టమైన బహిర్గత బహుమానం లేకపోవడం
4. లక్ష్యాలకు సంబంధించి కింది వాక్యాల్లో సరికానిది?
   1) లక్ష్యం ఫలితాన్ని ఎలా సాధించాలో వర్ణిస్తుంది
   2) లక్ష్యం పాఠ్యాంశ కేంద్రీకరణం, దిశను సూచిస్తుంది
   3) లక్ష్యం అభ్యసన ఫలితాలను వర్ణిస్తుంది
   4) లక్ష్యం విద్యార్థులు చేరుకోవాల్సిన గమ్యాన్ని సూచిస్తుంది.
5. పాఠశాల మార్గదర్శకత్వం- మంత్రణం కార్యక్రమం ప్రయోజనం దేనితో వ్యవహరిస్తారు?
   1) వృత్తిపర సమస్యలు 2) విద్యావిషయక సమస్యలు
   3) విద్యార్థుల వికాసం 4) వ్యక్తిగత సమస్యలు
6. వివిధ నేపథ్యాలున్న విద్యార్థులున్న మూడో తరగతిలో ఉపాధ్యాయుడు విద్యపట్ల అనుకూల వైఖరిని పెంపొందించడానికి ప్రోత్సహించే అనువైన పరిసరాన్ని కలిగించాలనుకుంటాడు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో ఉపాధ్యాయుడికి కిందివాటిలో ఒక వ్యూహం ఎక్కువగా తోడ్పడే అవకాశం ఉంది?
   1) విద్యార్థులకు అధిక సాధన దీర్ఘకాల లాభాలను ఉద్ఘాటించడం
   2) విద్యార్థుల నిష్పాదనను మెరుగుపర్చడానికి మూర్త పునర్బలాలను ఉపయోగించడం
   3) అధిక నిష్పాదన ప్రమాణాలకు సరిపోయే విధంగా విద్యార్థుల పనిని పొగడడం
   4) విద్యార్థుల ప్రగతి, అభ్యాసకులుగా పెరిగే సమర్థతను నొక్కిచెప్పడం
7. మాంటిస్సోరీ ప్రకారం వికాస మార్గాన్ని, ఆత్మభావన ఏర్పాటును నిశ్చయించేది?

1) మనస్సు　　2) శరీరం　　3) వయోజనులు　　4) ఆత్మ

**8. శిశువు వికాస దశ?**

1) అడ్డంగా ఉంటుంది　　2) నిలువుగా ఉంటుంది

3) ప్రాగుక్తీకరించలేం

4) శిరః పాదాభిముఖంగా, సమీప దూరస్థంగా ఉంటుంది.

**9. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు సమకూర్చవలసింది?**

1) సహాయక ఉపాధ్యాయుడు　　2) విద్యార్థులు కోరిన ఉపాధ్యాయుడు

3) శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు　　4) ఎవరైనా అక్షరాస్యుడు

**10. కింది వారిలో తొమ్మిదేళ్ల వయసున్న విద్యార్థుల సాంఘిక వికాసంపై అనుకూల ప్రభావం చేయడానికి ఎక్కువ అవకాశం ఉన్న ఉపాధ్యాయ వ్యూహం?**

1) విద్యార్థులకు తరగతి కృత్యాల సమయంలో వారి భావాలను స్వేచ్ఛగా వ్యక్త పరిచే అవకాశాలను కలిగించడం

2) సహకార భావమే గానీ పోటీతత్వం లేని విద్యార్థి కృత్యాలను ఉద్ఘాటించడం

3) సవాలు లేదా నిరాశ పూరితమైన కృత్యాలు చేయడానికి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడం

4) విద్యార్థుల నాయకత్వ, ఉపాధ్యాయ నాయకత్వ తరగతి కృత్యాల మధ్య సమతుల్యతను ఏర్పర చడం

**11. చాలావరకు మానవ లక్షణాలు అనేక జన్యువులు కలిసి పనిచేయడం ద్వారా ఏర్పడ తాయి. దీన్ని ఏమంటారు?**

1) క్రోమోజోములు　　2) బహుజన్యత్వం

3) అప్రభావక　　4) ప్రభావక

**12. ప్రజ్ఞ నిర్వచనంలో భాగం కానిది?**

1) సృజనాత్మకంగా ఉండగలిగే సామర్థ్యం

2) వనరులను సమర్థంగా ఉపయోగించగలిగే సామర్థ్యం

3) అనుగుణ్యతా సామర్థ్యం

4) సమస్యలను పరిష్కరించ గలిగే సామర్థ్యం

**13. NCF-2005 ప్రకారం ఆంగ్లభాష బోధనోద్దేశం దీన్ని నిర్మించడం?**

1) బహుభాషావాదం　　2) ఆంగ్లం మాత్రమే

3) ఏకభాషా వాదం　　4) ద్విభాషా వాదం

**14. యవ్వన ఆరంభ దశ?**

1) లైంగిక పరిణతికి దారితీసే పెరుగుదల, హార్మోన్‌ల మార్పుదశ

2) బాలికల కంటే బాలురు పొడవుగా కనిపించి హఠాత్తు పెరుగుదల సంభవించే 1 నుంచి 2 ఏళ్ల కాలం

3) కౌమార దశ మాదిరిది

4) బాలికల్లో కంటే ముందు బాలురలో కలుగుతుంది

**15. బండూర ప్రకారం కింది వాటిలో ప్రవర్తనా నమూనాలో ముఖ్యం కానిది?**

1) సంప్రదాయక నిబంధనం  2) పరిశీలకుల లక్షణాలు

3) అనుకరణ ప్రవర్తన పర్యవసానాలు  4) నమూనా లక్షణాలు

**16. 'ప్రిన్సిపల్ ఆఫ్ గెస్టాల్ట్ సైకాలజీ' అనే పుస్తకాన్ని రచించిన వారు?**

1) కర్ట్ కోఫ్కా  2) మాక్స్ వర్థీమయర్

3) కార్ల్ యంగ్  4) ఓల్ఫ్‌గాంగ్&కోహ్లార్

**17. ఒక ప్రత్యేక ప్రవర్తన పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?**

1) అనుకూల పునర్బలనం  2) ప్రతికూల పునర్బలనం

3) కార్యసాధక నిబంధనం  4) విరమణ

**18. విద్యార్థుల్లో ఎవరికైనా ఒకరికి అభ్యసన వైకల్యం ఉంటే కింది విద్యార్థి కేంద్రీకృత సూత్రాల్లో ఉపాధ్యాయుడు పరిగణించాల్సింది?**

1) అభ్యసనంలో ఉన్న వైయక్తిక భేదాలు

2) అభ్యసనం, భిన్నత్వం

3) జ్ఞాన నిర్మాణం 4) వ్యూహాత్మకఆలోచన

**19. వీటిని నొక్కి చెప్పే అభ్యసన పరిసరం కలిగించడం ద్వారా విద్యార్థులకు అనుకూల ఆత్మభావన పెంపొందించుకోవడంలో ఉపాధ్యాయుడు సహాయపడొచ్చు?**

1) నిష్పాదన లక్ష్యాలను సాధించే మూర్త పునర్బలనం

2) సాంఘిక పరస్పర చర్య కీలకంగా ఉండే బోధనా కృత్యాలు

3) వైయక్తిక ప్రగతి, మననశీల చింతన

4) ఒకేస్థాయి సాధన కలిగే విద్యార్థులతో అభ్యసించే అవకాశాలు

**20. పియాజే సంజ్ఞానాత్మక సిద్ధాంతం ప్రధానంగా దేనికి సంబంధించింది?**

1) సరికాని సంజ్ఞలను సరిచేసే చికిత్సాత్మక పద్ధతులు

2) జ్ఞానేంద్రియ చలనాత్మక వికాసంలోని సమస్యలు

3) పెరిగే శిశువుపై సామాజిక ప్రపంచ ప్రభావం

4) ఆలోచించే సామర్థ్యాభివృద్ధి

**21. పుట్టిన నాటికే పూర్తిగా అభివృద్ధి చెందే జ్ఞానేంద్రియం?**

1) వాసన  2) స్పర్శ  3) వినికిడి  4) చూపు

22. కింది చికిత్సా పద్ధతుల్లో ప్రవర్తనా మార్పునకు ఉదాహరణ?

1) ఇతరుల ప్రవర్తనను వ్యక్తి విశ్లేషించ గలిగేలా చేయడం

2) ఇతరుల ప్రవర్తనను వ్యక్తి మార్పు చేయగలిగేలా చేయడం

3) సర్దుబాటుకాని ప్రవర్తనలు, ఉద్వేగాలను వ్యక్తి అనభ్యసించేలా చేయడం

4) తన బాల్య ప్రవర్తనలను వ్యక్తులు అన్వేషించేలా చేయడం

23. కోహెల్ బర్గ్ ప్రతిపాదించిన ఏ దశలో శిశువు దొరికి పోతాననే ఉద్దేశంతో 'దొంగతనం చేయడం తప్పు ' అని చెపుతాడు?

1) మంచి బాలుడు లేదా మంచి బాలిక అనే నైతికత (దశ 3)

2) అధికారం, సాంఘిక క్రమాన్ని, పాటించే నీతి (దశ 4)

3) శిక్ష విధేయత (దశ 1)

4) సాధనోపయోగ సుఖవాదం (దశ 2)

24. పిల్లల్లో పుట్టుకతో భాషను ఆర్జించే ఉపకరణం ఉంటుందని పరికల్పన చేసిన సిద్ధాంత కర్త?

1) చామ్‌స్కీ    2) వైగాట్ స్కీ    3) కోఫ్కా    4) పియాజె

25. ప్రజ్ఞా లబ్ధి గణనల విస్తరణ?

1) స్త్రీ పురుషుల మధ్య సగటులో తేడాలను తెలుపుతుంది

2) 100 తరువాత హఠాత్తుగా పడిపోతుంది

3) సుమారు సాధారణ లేదా గంట ఆకారం

4) చాలామంది 80–100 మధ్య ఉంటారని తెలుపుతుంది

26. ఉపాధ్యాయుడు తన తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి పని ఇచ్చాడు. ఇక్కడ ఉపాధ్యాయుడు పరిగణించింది?

1) వైయక్తిక భేదాలు    2) సాధన

3) ఆసక్తులు    4) కుటుంబ నేపథ్యం

27. కింది మనోవిజ్ఞానశాస్త్ర రంగాల్లో సర్దుబాటు సమస్యల లాంటి తక్కువ స్థాయిలో గల మానసిక సమస్యలను నిర్ధారించి తగిన చికిత్సను అందించేది?

1) మూర్తిమత్వ మనోవిజ్ఞానశాస్త్రం    2) ప్రయోగ మనోవిజ్ఞానశాస్త్రం

3) వికాస మనోవిజ్ఞానశాస్త్రం    4) మంత్రణ మనోవిజ్ఞానశాస్త్రం

28. స్మృతిని పెంపొందించేది?

1) బట్టీ స్మృతి    2) రిహార్స్‌లు

3) నిర్విరామ అభ్యాసం    4) చదివిన తర్వాత వీలైనంత సమయం మెలకువగా ఉండటం

29. స్వేఛ్ఛాపూరిత ఇచ్ఛ, ఆత్మ ప్రస్థావనపై కేంద్రీకరించే ఉపగమం?

1) సంజ్ఞానాత్మక మనోవిజ్ఞాన శాస్త్రం    2) మానవతావాదం

3) మనో విశ్లేషణ　　4) ప్రవర్తనా వాదం

**30. శిశువును తెల్లని ఎలుకకు భయపడేటట్లు సంప్రదాయక నిబంధనతో చేశారు. ఒకవేళ ఆ శిశువు తెల్లని కుందేలును చూసి కూడా భయపడితే అది?**

1) ఉద్దీపన- గుర్తించుట　　2) ఉద్దీపన- విభేదీకరించుట

3) ఉద్దీపన -సాధారణీకరణం　　4) ఉద్దీపన- విచక్షణ

**31. 'గౌతమీ కోకిల' గారి 'దీపావళి' ప్రసిద్ధమైన?**

1) కథా సంకలనం　　2) కావ్య సంకలనం

3) వ్యాస సంకలనం　　4) కవితా సంకలనం

**32. 'పోషణ'లో ఉంది, 'దూషణ' లో లేదు**

**'మమత'లో ఉంది, 'మమకారం'లో లేదు**

**'మన'లో ఉంది, 'మాట'లో లేదు**

**ఈ పొడుపు కథలోని కవి పేరు?**

1) మంచన　　2) పోతన　　3) సోమన　　4) కేతన

**33. ప్రాచీన కావ్య భాషకు నేటికీ ప్రామాణికంగా భావించే వ్యాకరణ గ్రంథం?**

1) అప్పకవీయం　　2) ఆంధ్రశబ్ద చింతామణి　　3) బాల వ్యాకరణం　　4) ప్రౌఢ వ్యాకరణం

**34. 'సిద్ధాంత శిరోమణి' అనే గణిత శాస్త్ర గ్రంథం రచించింది?**

1) బ్రహ్మగుప్తుడు　　2) కోల్‌బ్రూక్　　3) భాస్కరాచార్యుడు　　4) మహేశ్వరుడు

**35. 'నీ కంఠంబు కౌగిలించి పట్టుకొని వచ్చెదను' ఈ వాక్యాన్ని వ్యవహార భాషలో రాస్తే?**

1) నీ కంఠాన్ని కౌగిలించుకొని పట్టుకొని వస్తాను

2) నీ కంఠంబు పెనవేసి పట్టుకొని వస్తాను

3) నీ కంఠంబు కౌగిలించి పట్టుకొనివస్తాను

4) నీ కంఠము కౌగిలించి పట్టుకొని వచ్చెదను

**36. వేటగాడు జింకను చూశాడు. అతడు దాన్ని బాణంతో కొట్టాడు. ఈ వాక్యాలను కలిపి ఒక వాక్యంగా రాస్తే?**

1) వేటగాడు జింకను చూసి అతడు బాణంతో కొట్టాడు.

2) వేటగాడు జింకను చూసి అతడు దానిని బాణంతో కొట్టాడు

3) వేటగాడు జింకను చూశాడు దానిని బాణంతో కొట్టాడు

4) వేటగాడు జింకను చూసి బాణంతో కొట్టాడు

**37. ఆనంద్ రవికి ఆర్థిక సాయంచేశాడు. ఈ వాక్యంలోని క్రియను భవిష్యత్కాలం లోకి మార్చి రాస్తే?**

1) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చేయలేదు

2) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చెయ్యడు

3) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చేస్తున్నాడు

4) ఆనంద్ రవికి ఆర్థిక సాయం చేస్తాడు

38. 'ఆలు' అనేమాట ఒకప్పుడు ఈ అర్థంలో వాడేవారు?

1) శిశువు 2) స్త్రీ 3) రాణి 4) తల్లి

39. 'గోయి' శబ్దం బహువచన రూపం గోతులు. ఈ బహువచన రూపం ఏర్పడటానికి గోయి శబ్దం చివరి వర్ణానికి వచ్చిన ఉపవిభక్తి?

1) టి 2) ఉ 3) తి 4) ఇ

40. 'కరి మ్రింగిన వెలగపండు' ఈ సామెతలో 'కరి' అంటే?

1) చేయి 2) మొసలి 3) ఏనుగు 4) చీడపురుగు

41. అనంత లక్ష్మమ్మ, బూర్గుల రామకృష్ణారావు గారి 'కళత్రము' ఈ వాక్యంలో 'కళత్రము' అనే శబ్దం?

1) స్త్రీ బోధకం 2) త్రి లింగం 3) పు లింగం 4) పురుషబోధకం

42. 'దుర్గము' అనే పదానికి వ్యుత్పత్త్యర్థం?

1) ప్రయాసంతో పొందదగింది 2) చెట్లు చేమలతో ఆవరించేది

3) క్లేశముతో నెరుంగదగినది 4) దుర్గతిని పొందజేసేది

**కింది పేరాలను చదవి 43 నుంచి 48 ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి.**

వాడుకభాష ఆవశ్యకత గురించి అది ఉద్య మరూపంలో మొదలవడానికి సుమారు ఒక దశాబ్దం ముందర, కన్యాశుల్కం పీఠికలో గురజాడ దానికి గట్టి ప్రాతిపదికను వేశారు. రెండో కూర్పు పీఠికలో ఆ ఉద్యమం విజయాన్ని (కన్యాశుల్కం తెలుగు సాహిత్య చరిత్రలో మహత్తర ఘటనగా మెప్పు పొందడాన్ని ) వివరించారు. గ్రాంథిక భాషావాదులతో వాదోపవాదాల్లో, గిడుగు రామమూర్తితో కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో తలమునకలుగా నిమగ్నులయ్యారు. నిరాధారాలుగా, ఊహాకల్పితాలుగా ఉన్న ఇతివృత్తాల అలవాటును, పాండిత్యంలేని సామాన్యలకు అంతుపట్టని గ్రాంథిక భాష అలవాటును తిరుగులేని వాదనాబలంతోనూ, అందమైన రచనలతోనూ దురభ్యాసాలుగా నిరూపించి నూతన భాషా సాహిత్యాలను స్థాపించారు.

గురజాడ ఆరాటమంతా మంచిని పెంచడం కోసం, ఈసురోమనిపడివుండే మనుషులకోసం, మనుషులు ఈసురోమంటూ ఉంటే దేశం ఎలా బాగుపడుతుందని ఆయన అడుగుతున్నారు. దేశం బాగుపడాలంటే, ఇటువంటి మనుషులు సుఖపడాలి, బాగుపడాలి, అందుకోసం, ఉత్పత్తిని పెంచి విదేశీ సరుకులకు బదులుగా, స్వదేశీ సరుకులు దేశంలో నింపాలి.

43. 'పీఠిక' అంటే?

1) గ్రంథానికి మొదట్లో రాసే కవి చరిత్ర

2) గ్రంథానికి మొదట్లో పాఠకుల అభి ప్రాయాలు తెలుపుతూ రాసే అంశం

3) గ్రంథానికి మొదట్లో దాని పుట్టు పూర్వోత్తరాలు తెలుపుతూ రాసే వివరణ

4) గ్రంథానికి మొదట్లో ఇచ్చే కఠిన పదాల అర్థాల పట్టిక

**44. 'తలమునకలు' అనే జాతీయం ఈ అర్థంలో వాడుతున్నారు?**

1) తన శక్తి మీరునట్లు 2) తన శక్తి లేకుండా

3) తన తల మునుగునట్లు 4) తన శక్తికి తక్కువ

**45. 'కన్యాశుల్కం' నాటక రచయిత?**

1) గురజాడ అప్పారావు 2) చిలకమర్తి లక్ష్మీనరసింహం

3) కందుకూరి వీరేశలింగం 4) గిడుగు రామమూర్తి

**46. 'ఇతివృత్తం' అంటే?**

1) రసం 2) శైలి 3) పాత్ర 4) విషయం

**47. గురజాడ స్వదేశీ సరుకులను దేశంలో నింపాలనడంలో ఉద్దేశ్యం?**

1) విదేశం బాగుపడటానికి 2) స్వదేశం గొప్పను తెలియజేయడానికి

3) విదేశీయులను ద్వేషించడానికి 4) స్వదేశం బాగుపడటానికి

**48. పాండిత్యంలేని సామాన్యులకు అంతుపట్టని భాష?**

1) మాండలిక 2) ప్రామాణిక 3) వాడుక 4) గ్రాంథిక

**కింది పద్యాన్ని చదివి 49 నుంచి 54వ ప్రశ్నల వరకు సరైన సమాధానాలను గుర్తించండి.**

*నీసతి పెక్కు గల్మిలిడఁ నేర్పరి లోకము కల్మషంబుగా*
*నీ సుత సేయు బావనము నిర్మిత కార్యధురీణ దక్షుడై*
*నీ సుతుడిచ్చు నాయువును నిన్ను భజిం చిన గల్గకుండినే*
*దాసుల కీప్సితార్థములుః దాశరథీ కరుణాపయోనిధీ.*

**49. కల్మి అనే పదానికి అర్థం?**

1) ధర్మం 2) మోక్షం 3) కోరిక 4)సంపద

**50. ఇది ఏ వృత్త పద్యం?**

1) మత్తేభం 2) శార్దూలం 3) ఉత్పలమాల 4) చంపకమాల

**51. 'నీ సుత సేయు భావనము' అనే పాద భాగంలో 'సుత' ఎవరు?**

1) పార్వతి 2) గంగ 3) లక్ష్మి 4) సీత

**52. 'నీ సుతుడిచ్చు నాయువును'కవి ఎవరినుద్దేశించి చెబుతున్నాడు?**

1) ఈశ్వరుడు 2) శ్రీరాముడు 3) బ్రహ్మ 4) మన్మథుడు

**53. పై శతక పద్య రచయిత?**

1) వేమన 2) గోపన్న 3) ధూర్జటి 4) బద్దెన

**54. 'ఈప్సితార్థములు' విడదీసి రాస్తే?**

1) ఈప్సిత +అర్థములు 2) ఈప్సిత్ + అర్థములు

3) ఈప్సితా+ అర్థములు　　4) ఈప్సిత + ఆర్థములు

55. 'కనీస అభ్యసన స్థాయిలు' దృష్టిలో ఉంచుకొని నీవు చేసే మూల్యాంకనం?

1) నిరంతర　　2) స్పష్టీకరణ

3) లక్ష్యాత్మక　　4) సామర్థ్యాధారిత

56. త్రిపార్శ్వ ఉపకరణాలను ఉపయోగించి బోధించే సందర్భంలో నీవు ఉపయోగించే ఉపకరణాలు?

1) మెరుపు అట్టలు　　2) తోలు బొమ్మలు

3) ఛాయా చిత్రాలు　　4) వ్యంగ్య చిత్రాలు

57. ముఖ యంత్రంలో ధ్వని పుట్టే పైభాగాలను ఏ మంటారు?

1) ప్రయత్నం　　2) జిహ్వ　　3) స్థానం　　4) కరణం

58. ఒక్క గుక్కలో ఒకసారి అర్థవంతంగా ఉచ్చరించగలిగే పద సముదాయాన్ని ఏ మంటారు?

1) పురోగమన వాఙ్మయ సమితి　　2) తిరోగమన వాఙ్మయ సమితి

3) నయనమితి　　4) వాఙ్మితి

59. విద్యార్థుల సంపూర్ణమూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసేది?

1) విద్యా ప్రణాళిక　　2) వార్షిక ప్రణాళిక

3) పాఠ్య ప్రణాళిక　　4) సహపాఠ్య ప్రణాళిక

60. నియోజన పద్ధతిని ఇలా కూడా పిలుస్తారు?

1) కృత్యాధార పద్ధతి　　2) చర్చా పద్ధతి

3) మాంటిస్సోరి పద్ధతి　　4) డాల్టన్ పద్ధతి

61. You are not going out today---? Complete the sentence with the right question tog.

1) aren't you　　2) are you

3) don't you　　4) do you

62. She saw me. The negative form of the sentence is---

1) She don't see me

2) She is not seen me

3) She doesn't see me

4) She didn't see me

63. Choose the appropriate question to get the reply. I am from Delhi.

1) Where you are from?

2) Where are you from?

3) Where do you from?

4) From where do you come?

64. There is a small park---- the top of the hill. Fill in the blank with the

correct preposition

1) at 2) to 3) on 4) in

65. Abdulla has bought a story book. The part of speech of the underlined word is?

1) an adverb 2) a verb 3) a noun 4) an adjective

66. Bittu said to himself. ' I am going to obey my parents.' He realized the importance of --- parents and started doing things at the right time. Fill in the blank choosing the suitable word.

1) obedient 2) disobeying
3) obeying 4) obedience

67. Wheat and rice are mere grass seeds. The word 'mere' means?

1) cheap 2) only
3) best 4) costly

68. It was warm, so I --- my coat (take) Fill in the blank with the correct form of the word given in the bracket.

1) have taken 2) am taking
3) took 4) was taking

69. The hotel was surprisingly cheap. I expected it to be--- (expensive). (Complete the sentence choosing the suitable alternative)

1) the most expensive 2) so expensive
3) most expensive 4) more expensive

70. 'The heading' in writing a letter includes?

1) the greeting 2) the writer's address
3) the address of the person to whom you are writing
4) the writer's address and the date

71. You can borrow the money---Complete the sentence choosing the correct answer.

1) however you pay it back as soon as possible
2) while you pay it back as soon as possible
3) If you pay it back as soon as possible
4) unless you pay it back as soon as possible

72. For / I've caused/ I 'm sorry/ any trouble. Identify the correct order of the words to make a meaningful sentence.

1) I'm sorry I've caused for any trouble
2) I'm sorry for any trouble I've caused
3) I've caused trouble for I'm sorry

4) I've caused trouble I'm sorry for any

73. Choose the word with the correct spelling

1) happenned 2) hapenned
3) happened 4) hapened

74. Identify the correct form of the adverb to fill in the blank.

I have told you ---

1) Twice 2) Many many times
3) one time 4) two times

75. Choose the set of words which are in the alphabetical order

1) Celebration, celebrity, center centimeter
2) Celebration, celebrity centimeter, center
3) Celebrity, centimeter celebration, center
4) Center, centimeter, celebrity celebration

**(76-79):** Fill in each of the numbered blanks in the following passage with the most suitable word out of the alternative (below the passage) given against each number.

A lion, an ass and a fox.........(76) ........ hunting and caught a deer.The ass divided it.......... (77).........three equal parts. This........ (78)........the lion,......... (79)......felt he was entitled to more than his partners. He rushed at the ass and killed him.

76. 1) go 2) goes 3) went 4) gone
77. 1) in 2) to 3) with 4) into
78. 1) angered 2) overjoyed 3) confused 4) frightened
79. 1) which 2) who 3) when 4) where

**(80-84):** Read the passage carefully and answer the questions given below it.

one day, a woman approached Gandhi with a strange request. Her daughter was excessively fond of sweets and she wanted Gandhi to persuade the girl to reduce her intake.

'She won't listen to me. But she will listen to you' said the mother. Gandhi patted the little girl on her cheek. smiled and asked her mother to come back three weeks later.

Three weeks later, the woman came back with her little girl, Gandhi the affectionate soul he was made her sit on his lap. He told her she should listen to her mother and eat fewer sweets, as too many were bad for her

health. The girl promised to cut down on sweets, The mother was relieved and thanked Gandhi.

But why did not you tell this three weeks ago when I first brought her? She asked curiously.

*'I could n't explained Gandhi smiling*

*Three weeks ago I too was addicted to sweets'*

80. The woman brought her daughter to Gandhi because

1) her daughter wangted to see Gandhi
2) She wanted her daughter to see Gandhi
3) Gandhi wanted to see her daughter.
4) her daughter would't listen to her but she would listen to Gandhi

81. One day, a woman approached Gandhi with a strange request. The strange request was

1) to ask Gandhi to eat sweets
2) to help her stop eating sweets
3) to tell her daughter to reduce eating sweets
4) to tell her daughter to eat sweets

82. Gandhi asked the woman to come back three weeks later because

1) Gandhi was also addicted to sweets
2) Gandhi wanted to teach the woman a lesson
3) Gandhi wanted the girl to learn it by herself
4) Gandhi wanted to find the solution from somebody

83. Gandhi told the girl

1) to eat more sweets
2) not to eat any sweets
3) to eat fewer sweets
4) to be affectionate to her mother

84. The word 'approached' in this passage means

1) brought to 2) came to
3) told 4) asked

85. Tongue twisters can be used effectively to improve

1) vocabulary 2) pronunciation
3) spelling 4) grammar

86. A structural drill can be useful in remedying the frequently occuring errors concerned with

1) vocabulary 2) Pronunciation of words

3) subject-verb agreement and tense forms 4) spellings

87. One of the features of the 'Direct method' is

1) class room activities are carried out only in the target language
2) teaching of vocabulary items in the from of word lists
3) transalation of sentences of texts
4) use of mother tongue only by the teacher in the class room

88. The technique 'skimming' in silent reading means

1) reading the passage word by word
2) locating the keywords of the passage
3) reading the whole passage slowly to get the details of the passage
4) reading the whole passage rapidly to get the gist of the passage.

89. The test-item, 'matching of sentences with pictures' tests the

1) Writing skill 2) reading skill
3) listening skill 4) speaking skill

90. Identify the minimal pair

1) sip-sheep 2) put-but
3) seat-sheet 4) sip-ship

**91. 370, 514లను 10 శేషం వచ్చేలా భాగించే గరిష్ఠ సంఖ్య?**

1) 14 2) 32 3) 72 4) 12

**92. రెండు కుండల బరువు 5 3/4 కి.గ్రా., వాటిలో ఒక కుండ బరువు 2 1/4 కి.గ్రా. ఐతే రెండో కుండ బరువు. (కి.గ్రా.ల్లో)?**

1) 2 1/4 2) 3 1/2 3) 2 3/4 4) 3 1/4

**93. 60, 165 సంఖ్యల గరిష్ఠ సామాన్య భాజకం?**

1) 20 2) 15 3) 60 4) 165

**94. రెండు ప్రధాన సంఖ్యల మధ్య భేదం 2 ఐతే ఆ సంఖ్యలను ఏమని పిలుస్తాం?**

1) బేసి సంఖ్యలు 2) సంయుక్త సంఖ్యలు
3) పరస్పర ప్రధాన సంఖ్యలు 4) కవల ప్రధాన సంఖ్యలు

95. $\frac{1}{2}A = \frac{1}{3}B$ ఐతే A:B విలువ?

1) $\frac{1}{3}:\frac{1}{2}$ 2) 3:2 3) 2:3 4) 3:1

96. ఒక చతురస్ర వైశాల్యం 4 హెక్టార్లైతే దాని భుజం పొడవు (మీటర్లలో)?

1) 300 2) 400 3) 100 4) 200

97. $\overline{0.2} + \overline{0.23}$ విలువ

1) $0.4\overline{5}$  2) $0.\overline{25}$  3) $0.\overline{45}$  4) $0.\overline{43}$

98. ఒక తోటలో 3/8 వంతు కొబ్బరి చెట్లు, 1/8 వంతు మామిడి చెట్లు ఉంటే మిగిలిన చెట్ల భాగం?

1) 4/8  2) 5/8  3) 2/8  4) 3/8

99. 6 కి.గ్రా. మామిడి పండ్ల వెల ₹84 ఐతే 7 1/2 కి.గ్రా. మామిడి పండ్ల వెల (రూ.ల్లో)?

1) 107  2) 106  3) 108  4) 105

100. రమ్య వయసు 15 ఏళ్లు. వాళ్ల అమ్మ వయసు 40 ఏళ్లు ఐతే వారి వయసుల నిష్పత్తి?

1) 3:8  2) 2:8  3) 8:3  4) 5:8

101. కింది సంఖ్యల్లో అకరణీయ సంఖ్య?

1) 1.5  2) $1.\overline{5}$  3) $\sqrt{4}$  4) $\sqrt{5}$

102. $\sqrt{2} = 1.414$ ఐతే $\sqrt{8}$ విలువ?

1) 6.288  2) 8.148  3) 2.828  4) 2.238

103. ఒక దీ.చ. వైశాల్యం పొడవులు వరుసగా 90 చ.సెం.మీ, 15 సెం.మీ. ఐతే దాని వెడల్పు (సెంటీమీటర్లలో)?

1) 10  2) 5  3) 9  4) 6

104. కమ్మీ రేఖా చిత్రంలో దత్తాంశ విలువలు ఏ విధంగా సూచిస్తారు?

1) వృత్తాలు  2) త్రిభుజాలు
3) చతురస్రాలు  4) దీర్ఘ చతురస్రాలు

105. 36 మంది ఒక పనిని 12 రోజుల్లో చేస్తే అదే పనిని 9 మంది చేయడానికి పట్టే రోజులు?

1) 48  2) 60  3) 24  4) 36

106. ఒక రేఖాఖండానికి ఉన్న తుది బిందువుల సంఖ్య?

1) 3  2) 4  3) 1  4) 2

107. 3, 7, 9, x సంఖ్యలు అనుపాతంలో ఉంటే 'x' విలువ?

1) 12  2) 63  3) 10  4) 21

108. రెండు సంఖ్యలకు '1' తప్ప ఉమ్మడి కారణాంకాలు లేకపోతే ఆ సంఖ్యలు?

1) సంయుక్త సంఖ్యలు  2) సరి సంఖ్యలు
3) కవల ప్రధాన సంఖ్యలు  4) పరస్పర ప్రధాన సంఖ్యలు

109. కింది వాటిలో ఒక పూర్తి భ్రమణాన్ని సూచించే కోణం?

1) 90°  2) 0°  3) 180°  4) 360°

110. ఒక చతురస్రం వైశాల్యం 1225 చ.మీ. ఐతే దాని చుట్టుకొలత (మీటర్లలో)?

1) 140 2) 200 3) 100 4) 120

111. కమ్మీ రేఖాచిత్రం నిర్మాణంలో కింది విషయం పరిగణనలోకి తీసుకోరు?

1) ఆధార రేఖ 2) కమ్మీల వైశాల్యం

3) వెడల్పు 4) ఎత్తు

112. ఒక వస్తువు కొన్న వెల ₹ 640, అమ్మిన వెల ₹ 680 ఐతే లాభశాతం?

1) 5 1/4 2) 6 1/2 3) 7 1/4 4) 6 1/4

113. ఒక కోణం కొలత $180^\circ$ ఐతే దాన్ని ఏమని పిలుస్తాం?

1) సంపూర్ణకోణం 2) సరళ కోణం

3) అల్ప కోణం 4) అధిక కోణం

114. 1515 సంపూర్ణవర్గం కావడానికి కలపాల్సిన కనిష్ఠ ధన సంఖ్య?

1) 7 2) 8 3) 5 4) 6

115. పాఠ్యబోధన కోసం తయారు చేసిన బోధనోప కరణాలు ఎక్కువగా ఏ సోపానంలో ఉపయోగిస్తారు?

1) పునర్విమర్శ 2) సాధారణీకరణం

3) విషయ విశదీకరణం 4) ఉపోద్ఘాతం

116. మొదటి అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ నిర్వహించిన దేశం?

1) బ్రెజిల్ 2) నార్వే

3) మాస్కో 4) రుమేనియా

117. 'సంశ్లేషణ' అనే లక్ష్యం దేనికి చెందింది?

1) జ్ఞానాత్మక రంగం 2) ఉద్వేగ వికాస రంగం

3) భావావేశ రంగం 4) మానసిక చలనాత్మక రంగం

118. గణిత శాస్త్రం ఏ విషయానికి సంబంధించింది కాదు?

1) సామాన్యీకరణం 2) వర్ణనాత్మకం

3) తార్కికం 4) విశ్లేషణం

119. 'ఉపజ్ఞత' ఏ విలువకు సంబంధించింది?

1) క్రమశిక్షణ 2) సాంస్కృతిక

3) సామాజిక 4) కళాత్మక

120. కింది వాటిలో ఒక నిర్దిష్టమైన పటం, ఫలితాలను ప్రదర్శించడానికి ఉపయోగించేది?

1) జియోబోర్డ్ 2) పెగ్ బోర్డ్

3) నల్ల బల్ల 4) ప్లానెల్ బోర్డ్

121. 'ఇగ్లూ'లను ఎక్కడ చూడొచ్చు?

1) జపాన్ 2) ఐస్‌లాండ్

3) ధృవ ప్రాంతం 4) కాశ్మీరు లోయ

122. ఈత రానివారు నీట మునిగినప్పుడు చనిపోతారు. ఎందుకంటే?

1) $CO_2$ అధికంగా తీసుకోవడంతో 2) నీటి పీడనం వల్ల

3) నీటిని అధికంగా తాగడం వల్ల 4) గాలి లేకపోవడం వల్ల

123. చెలమలు/ఊటలు అనేవి?

1) భూమి లోతు పొరల్లోని నీటి వనరులు

2) ఎడారుల్లోని ఒయాసిస్‌లోని నీటి వనరులు

3) నేలపై పొరకు దిగువన ఉండే నీటి వనరులు

4) వర్షాకాలంలోని నీటి ప్రవాహాలు

124. వీటిలో అతి పెద్ద జంతువు?

1) ఒంటె 2) జిరాఫీ 3) ఏనుగు 4) నీలి తిమింగలం

125. లండన్ సమీపంలోని గ్రీనిచ్ గుండా పోయే రేఖాంశం?

1) 90° 2) 180° 3) 0° 4) 45°

126. 82 1/2° తూర్పు రేఖాంశం దేనికి అతి సమీపంగా పోతుంది?

1) వారణాసి 2) కాకినాడ

3) ఢిల్లీ 4) ముంబై

127. దిల్వారాజైన్ దేవాలయాలు ఉన్న ప్రాంతం

1) తమిళనాడు 2) రాజస్థాన్

3) హర్యానా 4) పంజాబ్

128. ప్రపంచంలో రెండో అత్యంత వేగవంతమైన జంతువు?

1) చిరుతపులి 2) కృష్ణజింక

3) కుందేలు 4) ఖడ్గమృగం

129. స్వాతంత్ర్యానంతరం, పంచాయతీరాజ్ వ్యవస్థను సూచించిన కమిటీ?

1) మాల్కమ్ ఆదిశేషయ్య 2) బన్సారీలాల్ జవహర్

3) బల్వంతరాయ్ మెహతా 4) యశ్వంత్‌రాయ్

130. 'బలి' దీని పేరు?

1) తొలి వేదకాలపు పన్ను 2) వేదకాలం నాటి ఒక లిపి

3) ఒక తెగ ముఖ్య సైనికాధికారి 4) పూర్వ చారిత్రక యుగపు ఒక రకమైన నృత్యం

131. ఏకశిలా నిర్మాణానికి ఉదాహరణ?

1) ఆలయ్ దర్వాజా 2) కుతుబ్ మీనార్

3) సాంచీ స్థూపం 4) మహాబలిపురం దేవాలయాలు

132. 'త్రిరత్న' సిద్ధాంతాలు దేనికి చెందుతాయి?

1) జుడాయిజం　　2) ఆదర్శవాదం

3) బౌద్ధమతం　　4) జైన మతం

133. 'చక్రం' ఎప్పుడు కనుగొన్నారు?

1) లోహ యుగం　　2) పాతరాతి యుగం

3) నవీన శిలాయుగం　　4) మధ్య శిలాయుగం

134. జాతీయ చిహ్నంపై ఉండే 'సత్యమేవ జయతే' ఏ లిపిలో రాశారు?

1) సంస్కృత　　2) ప్రాకృతిక

3) ద్రావిడ　　4) దేవనాగరి

135. UNO మానవ హక్కుల ప్రకటన ఆమోదించిన తేదీ?

1) 12 అక్టోబర్, 1949　　2) 26 జనవరి, 1950

3) 10 డిసెంబర్, 1946　　4) 10 డిసెంబర్, 1948

136. కేంద్ర సమాచార కమిషనర్‌ను నియమించేవారు?

1) భారత రాష్ట్రపతి　　2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3) భారత ప్రధానమంత్రి　　4) పార్లమెంట్‌లోని మెజార్టీ పార్టీ సభ్యులు

137. ఒక బాలుడు ఒక కుండను నేల నుంచి పైకి తీయాలి. అతని కదలికలో అతనికి ఉపయోగపడే కీలు?

1) జారెడు కీలు　　2) బొంగరపు కీలు

3) మడతబందు కీలు　　4) బంతిగిన్నె కీలు

138. దేని బాధితుడికి టార్టారిక్ ఆమ్లం ఉప యోగించి ప్రథమ చికిత్స చేస్తారు?

1) పాము కాటు　　2) కుక్క కాటు

3) కీటకం కాటు　　4) తేలు కాటు

139. దేశానికి సంబంధించి 'కుటుంబం' పాత్ర?

1) జాతికి, సమాజానికి బాధ్యత గల పౌరులుగా పిల్లలను సంసిద్ధులను చేయడం

2) పిల్లల మేలైన జీవితం కోసం ధనం, భూములను ఏర్పరచడం

3) పిల్లలను భావి జీవితానికి సంసిద్ధులను చేయడం

4) పిల్లలకు జయప్రదమైన భవితను కలిగించడం

140. 2008 ఒలింపిక్స్‌లో అభినవ్ భింద్రా ఎందులో బంగారు పతకం సాధించాడు?

1) రైఫిల్ షూటింగ్　　2) చదరంగం

3) టెన్నిస్　　4) బరువులు ఎత్తడం

141. 'ఇకేబానా' అంటే?

1) ఆకులతో అలంకరణ　　2) ఫలాలు, విత్తనాలతో అలంకరణ

3) ఫలాలు అమరిక 4) పుష్పాల అమరిక

**142. ఆహారాన్ని నిల్వ ఉంచే అంకురచ్ఛదం వేటి కలయిక వల్ల ఏర్పడుతుంది?**

1) నాళ కేంద్రకం, అండ కేంద్రకం 2) ద్వితీయ కేంద్రకం, అండకేంద్రకం

3) ద్వితీయ కేంద్రకం, పురుష కేంద్రకం 4) అండ కేంద్రకం, పురుష కేంద్రకం

**143. సముద్ర తీరప్రాంత రైతులు వీటిని పెంచాలని సలహా?**

1) జీడి మామిడి, చెరకు, కొబ్బరి 2) అరటి, ఆర్కిడ్స్, తాటి చెట్లు

3) సరుగుడు, జీడి మామిడి, ఆర్కిడ్స్ 4) సరుగుడు, పసుపు, చెరకు

**144. ఒక పరీక్ష నాళికలోని పాలకు కాపర్ సల్ఫేట్, సోడియం హైడ్రాక్సైడ్‌ల మిశ్రమ ద్రావణాన్ని చేర్చినప్పుడు పాలు ఊదారంగులోకి మారాయి. ఈ చర్య పాలలో ఏవి ఉన్నాయని సూచిస్తుంది?**

1) ఖనిజ లవణాలు 2) విటమిన్‌లు

3) కొవ్వులు 4) మాంసకృత్తులు

**145. 'యదార్థమున'కు ఉదాహరణ?**

1) గడ్డిజాతి మొక్కల్లో పరాగ సంపర్కం గాలి ద్వారా జరుగుతుంది

2) జీవకణం జీవి నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం

3) సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు

4) పదార్థాలు స్థితిని బట్టి 3 రకాలు

**146. విద్యార్థిలో ప్రవర్తనా పరివర్తనలు విద్యా ర్థి, విషయాల మధ్య సత్సంబంధాల వల్ల కలుగుతుంది. ఇది దేని వల్ల సాధ్యం?**

1) అభ్యసనానుభవాలు 2) అభ్యసనా ఫలితాలను మూల్యాంకనం చేయడం

3) బోధన 4) ప్రశ్నించడం

**147. విద్యార్థులు ఒకే జాతికి చెందిన రెండు మొక్కల్లో బాహ్య నిర్మాణంలోని తేడా లను పరిశీలించి కారణాన్ని ఏ జ్ఞానాంశం లో బాగా అవగాహన చేసుకుంటారు?**

1) బాహ్య స్వరూప శాస్త్రం 2) అంతర్నిర్మాణ శాస్త్రం

3) చరిత్ర 4) భూగోళ శాస్త్రం

**148. ప్రాతినిధ్య అభ్యసనానుభవానికి ఉదాహరణ?**

1) త్రి పరిమాణాత్మక నమూనాలు 2) క్షేత్ర పర్యటనలు

3) టెలివిజన్ 4) ప్రయోగశాల ప్రయోగాలు

**149. 5వ తరగతి విద్యార్థులు క్షేత్రపర్యటనకు వెళ్లి కొన్ని మొక్కల కొమ్మలు, జంతు వులు, రాళ్లు, మట్టి నమూనాలను తెచ్చా రు. వారు వాటిని పాఠశాల ప్రయోగ శాలలో ఉంచారు. ఈ నైపుణ్యం?**

1) గుర్తించడం, హస్త లాఘవం 2) నమోదు చేయడం, పటాలు గీయడం

3) నివేదించడం, పరిశీలించడం 4) సేకరించడం, భద్రపరచడం

**150. ఉపాధ్యాయుడు 4వ తరగతి విద్యార్థులకు యూనిట్ పరీక్ష నిర్వహించాలని భావించాడు. దాని కోసం సిద్ధపరచాల్సిన భారత్వ పట్టికలు?**

1) పరీక్షాంశాలు, విషయం, లక్ష్యాలు, ప్రమాణాలు, ఉప ప్రమాణాలు

2) విషయం, పరీక్షాంశాల రకం, ప్రమాణాలు

3) లక్ష్యాలు, విషయం, పరీక్షాంశాల రకం, కాఠిన్యతా స్థాయి

4) లక్ష్యాలు, ప్రమాణాలు, విషయం, కాఠిన్యతా స్థాయి